


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 8 జనవరి 2025 3 పేజీలు




# కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలి

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- నియోజక వర్గంలో సాగు, త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా పనులు చేపడుతున్నాం
- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి
- 52 కోట్లతో మంచినీటి సరఫరా పనులకు భూమిపూజ, శంకుస్థాపన

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపల్ ప్రాంతంలో అమృత్ పథకం క్రింద 52 కోట్లతో మంచినీటి సరఫరా పనులకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ., 50 సంవత్సరాలకు సరిపడే త్రాగునీటి సౌకర్యాల పనులు చేపట్టడం అభినంద నీయమన్నారు.






గడచిన 4 ఎండ్లలో ఒక వేయి కోట్ల రూపాయల తో నియోజక వర్గంలో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. నియోజక వర్గంలో 175 కోట్లతో పెదాలకు 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ శేట్కర్ మాట్లాడుతూ., కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమృత్ పథకం క్రింద 52 కోట్లతో త్రాగునీటి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతం వంద శాతం ఇరిగేషన్ ప్రాంతమని అన్నారు. బాన్సువాడ నియోజక వర్గం శాసన సభ్యులు, ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ., బాన్సువాడ నియోజకవర్గంలో 70 వేలకు పైగా ఇళ్ల, మున్సిపల్ లో 8900 ఇళ్లు ఉన్నాయని ఆయా గృహాలకు (మిగతా 2లో)

## ప్రభుత్వానికి ప్రజలకు వారధి
# సూర్య దినపత్రిక

- ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ
- సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి**

సంచలన దినపత్రిక సూర్య 2025 క్యాలెండర్‌ను మంగళవారం కామారెడ్డి పట్టణం నందు ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధి లాంటి దినపత్రిక సూర్య అని కొనియాడారు.సమాజంలో జరుగుతున్న అక్రమాలను అవినీతిని నిర్భయంగా ప్రజలకు చేరవేసే పత్రికలలో ముందు వరుసలో సూర్య దినపత్రిక ఉందన్నారు. నిర్భయంగా ప్రజలకు సమాజంలో జరుగుతున్నమంచి,చెడులను ప్రజలకు తెలియజేసేదే వార్తాపత్రికలని తెలియజేశారు. ఈ సందర్భంగా సూర్య దినపత్రిక ప్రతినిధులు విలేకరులు కలిసి షబ్బీర్ అలిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దినపత్రిక విలేకరులు తదితరులు పాల్గొన్నారు.



# వైకుంఠ ఏకాదశికి విస్తృత ఏర్పాట్లు

**సూర్య మోర్తాడ్**

అత్యంత పర్వదినమైన వైకుంఠ ఏకాదశి నిర్వహణకు ఆలయాలు ముస్తాబవుతున్నాయి. శ్రీమన్నారాయణుడు యోగ నిద్ర నుండి మేల్కొని ముక్కోటి దేవతలతో కలిసి దర్శనం ఇస్తారు. దీని కోసం వైకుంఠ ద్వారాలు తెరుచుకుంటాయి. ఈ రోజున స్వామి వారిని దర్శనం చేసుకుంటే కోర్కెలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. దీని కోసం అన్ని వైష్ణవ ఆలయాల్లో ఉత్తర ద్వారాలను ఏర్పాటు చేస్తారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని అతి పురాతనమైన అత్యంత మహిమాన్వితమైన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతీ సంవత్సరం ముక్కోటి ఏకాదశి ని వైభవంగా నిర్వహిస్తారు. ఇందు కోసం గ్రామాభివృద్ధి (మిగతా 2లో)



## గత సంవత్సరం రబీ కాలానికి
# సి.ఏం.ఆర్. త్వరగా సరఫరా చేయాలి



**సూర్య, కామారెడ్డి బ్యూరో**

2023-24 సంవత్సరం రబీ కాలానికి సి.ఏం.ఆర్. త్వరగా సరఫరా చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., గత సంవత్సరం రబీ (మిగతా 2లో)

## రైతు సమస్యల
# పరిష్కారానికి కృషి చేయాలి

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశానికి హాజరైన మంత్రి

**సూర్య కామారెడ్డి**


కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన వాళ్ళ పదవులు అలంకార ప్రాయం కావద్దని రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. కామారెడ్డి మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం మంగళవారం జిల్లా కేంద్రం లోని మార్కెట్ కమిటీ ఆవరణలో మాట్లాడుతూ..నూతన పాలకవర్గ సభ్యులు మార్కెట్ కమిటీ అభివృద్ధి కొరకు కమిటీ సభ్యులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి నూతన పాలకవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ..నూతన పాలకవర్గ సభ్యులు మార్కెట్ కమిటీకి ఆదాయం వచ్చేలా, రైతుల శ్రేయస్సు కోసం కష్టపడా లన్నారు. రైతుల సమస్యల పరిష్కారం దిశగా ఎదగాలని సూచించారు. కరీంనగర్‌లోని ముల్కనూర్ సొసైటీని పాలకవర్గం సందర్శించాలని, అక్కడి విధానాలను ఇక్కడ అమలు (మిగతా 2లో)



# రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చేసేలా కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, ప్రజల ప్రభుత్వమన్నారు. ప్రతిపక్షాలు రకరకాల విమర్శలు చేస్తున్నారని, అబద్ధాన్ని వందసార్లు చెప్తే నిజమని నమ్మే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీఆర్ ఎస్ కు లేదన్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగుతోందని తెలిసి కూడా నాడు సోనియాగాంధీ హైదరాబాద్ రాజధానిగా తెలంగాణ ఇచ్చారని,నాటి పాలకులు చేసిన అప్పుకు నూటికి 10 శాతం వడ్డీ చొప్పున 6500 కోట్లు నెలకీ వడ్డీ కడుతున్నామని తెలిపారు. వెళ్లే ముందు 40 వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారని విమర్శించారు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో కూడా ప్రతి మాట నిలబెట్టుకుంటున్నామని, ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఆదాయ వనరులు దండిగాఉండి కూడా నాడు కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పాతర వేశారని,




ప్రగతి భవన్ వెళ్తే గేట్లు బంద్ చేసేవారన్నారు. విగ్రహాలు పెట్టడం గొప్ప కాదు.. వాళ్ళను గౌరవించుకోవడం గొప్ప అని తెలిపారు. మన్మోహన్ సింగ్ లాంటి గొప్ప వ్యక్తి చనిపోతే ఆయన అంత్యక్రియలకు కేసీఆర్ ఎందుకు పోలేదని, కాలు లేదా.. కర్ర పట్టుకుని నడుస్తున్నాడా.. అని ఎద్దేవా చేశారు. కనీసం అసెంబ్లీకి వచ్చి అయినా నివాళులర్పించారా అని ప్రశ్నించారు. కామారెడ్డి పెద్ద చెరువుకు సంబంధించి టూరిజంగా మార్చేలా అభివృద్ధి చేస్తానని, విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించడం కోసం 50 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ, మార్కెట్ కమిటీ చైర్మన్ ధర్మగోని లక్ష్మీ రాజాగౌడ్, వైస్ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి, డైరెక్టర్లతో పాటు మాజీ ఛైర్మన్లు, నాయకులుపాల్గొన్నారు. హైకోర్టు తీర్పు కేటీఆర్ కు చెంపపెట్టు..ఏసీబీ కేసులో కేటీఆర్ హైకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్ ను కొట్టివేయడం ఆయనకు చెంపపెట్టు అని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. ఏసీబీ విచారణను కేటీఆర్ ఎదుర్కొక తప్పద న్నారు. ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలం లోనే 55 వేల మంది యువకులకు ఉద్యోగాలు ఇచ్చామని, మరో లక్షకు పైగా ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈనెల 26 నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని, ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. కేసిఆర్ వరి వేస్తే ఉరే అన్నాడని, కానీ తమ ప్రభుత్వం సన్నరకం వరి పండించిన రైతులను ఆదుకున్నామన్నారు. తర్వాత ఎంపీ సురేష్ శెట్కార్ కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల సమస్యల పరిష్కారానికే విద్యుత్ వేదిక

**సూర్య - నవీపేట్**



మండల కేంద్రంలో గల విద్యుత్ ఉపకేంద్రం ఆవరణలో మంగళవారం విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను సి జి ఆర్ ఎఫ్ 2 నిజామాబాద్ చైర్ పర్సన్ ఇ, నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పరిష్కార వేదికలో మూడు ఫిర్యాదులు రాగ రెండిటిని అక్కడికక్కడే పరిష్కరించినట్టు మిగతాది క్రాఫ్ కటింగ్ తర్వాత పరిష్కరిస్తామని తెలిపారు. అంతకుముందు 33/11 కెవి సబ్ స్టేషన్ ను పరిశీలించి మీ దృష్టికి వచ్చిన పరిష్కరించాల్సిన సమస్యలు ఏమైనా ఉన్నాయ అని ఏడిఈ ప్రశాంత్ రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చైర్మన్ ఈ నారాయణ మాట్లాడుతూ.. ఏవైనా విద్యుత్ సమస్యలు అనగా వినియోగదారుల విద్యుత్ బిల్లులు, రైతాంగానికి సంబంధించి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్, లూజ్ లైన్స్, విరిగిన విద్యుత్ స్తంభాలు తదితర చిన్న చిన్న సమస్యలు ఉంటే సి జి ఆర్ ఎఫ్ 2 కోర్టులో పరిష్కరించుకోవాలని తెలిపినారు. అందులో భాగంగా మూడు సమస్యలు మా దృష్టికి రాగా రెండు సమస్యలను ఇక్కడే పరిష్కరించామని మిగతాది వ్యవసాయ భూములలో లూస్ లైన్ కు సంబంధించిన సమస్య కాబట్టి రబీ సీజన్ తర్వాత పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని తెలిపారు. విద్యుత్ సప్లై విషయంలో రైతులు తమ సొంత తెలివితేటలు ఉపయోగించకుండా సంబంధిత అధికారులతో చేయించు కోవాలని తెలిపారు. రైతులు కెపాసిటర్లను సొంత ఖర్చులతో ఏర్పాటు చేసుకుంటే వారికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, కిషన్, రాజా గౌడ్, ఏఈ ఆనంద్ కుమార్, సబ్ ఇంజనీర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన బాగేపల్లి గ్రామస్తులు

**సూర్య రెంజల్**



పంటలను పండించుకునేందుకు సాగునీరు ను అందించేందుకు కృషి చేయాలంటూ మాజీ మంత్రి,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని బాగేపల్లి గ్రామస్తులు కలిసి విన్నవించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాస గృహంలో కలిసి పూలమాల,శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఎమ్మెల్యేతో మాట్లాడి తమ గ్రామానికి అవసరమైనటువంటి పంటలను పండించుకునేందుకు పక్కనే ఉన్న లిఫ్ట్ ద్వారా సాగునీరు ను అందించేందుకై కృషి చేయాలని ఎమ్మెల్యేకు తెలిపారు. గ్రామస్తులకు పక్కనే లిఫ్ట్ ఉన్నప్పటికీ పంటలు పండించుకునేందుకు అవకాశం లేకపోవడంతో చాలా బాధాకరంగా ఉందని రైతులు తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి, ఇరిగేషన్ శాఖకు సంబంధించిన అధికారులకు వివరాలను సేకరించి సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గ్రామస్థులు సాయిబాబా గౌడ్, సాయ గౌడ్, గోపాల్ సుదర్శన్, నాగయ్య, కిరణ్, చిన్నయ్య, సాయిలు, రైతులు తదితరులు ఉన్నారు.

## అన్నదాతల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుంది

**సూర్య- బిక్కనూర్**



ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా పేరిట ఎకరానికి 15 వేల రూపాయల చొప్పున చెల్లిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఇచ్చిన హామీలను నెరవేర్చక రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అన్నదాతల ఉసురు తగులుతుందని, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్ ఆరోపించారు. రైతుల పట్ల ప్రభుత్వ తీరుకు నిరసనగా మంగళవారం మండల కేంద్రం లోని స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద పార్టీ నాయకులు ఆందోళన నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా పేరిట రైతులకు ఎకరానికి 15 వేలు చెల్లిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 13 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు చెల్లించకపోగా మళ్లీ ఇప్పుడు 12 వేలు చెల్లిస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు భూమి రెడ్డి,తునికి వేణు, గుడిసె యాదగిరి,బోండ్ల రామచంద్రం,కందడి రమేష్ రెడ్డి, పోతిరెడ్డి, బోడ నరేష్,సరస్వతి ప్రభాకర్, మద్ది స్వామి,బిక్షపతి, కోడూరి సాయి గౌడ్, ముచ్చర్ల రాజిరెడ్డి అంబల్ల మల్లేశం,జిల్లాల రవీందర్ రెడ్డి,తక్కల మధు, బిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు దేవర లక్ష్మి మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రామారెడ్డి లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేసి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. రైతు రాజ్యం అని చెప్పుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ రైతులన్నీ నట్టేట ముంచుతూ, మేనిఫెస్టోలో చెప్పిన రైతు డిక్లరేషన్ ప్రకారం హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలమైన రైతును రుణమాఫీ అందరికీ చేయలేదని, రైతు భరోసాన్ని ఇవ్వలేదని కౌలు రైతులకు ఆదుకోలేదని, వరి ధాన్యానికి మద్దతు ధర ఇవ్వలేదని, ఏదైతే మేనిఫెస్టోలో రైతు బరోసకు 15 వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఇప్పుడు 12000 ఇస్తాను అనడం సిగ్గుచేటని, రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని కాంగ్రెస్ నాయకులను ప్రజాక్షేత్రములు నిలదీస్తామని ఇచ్చిన హామీ మేరకు 15 వేల రూపాయలు ఇవ్వకపోతే అడుగడుగునా అడ్డుకుంటామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల కార్యదర్శి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగెల శ్రీనివాస్, దండబోయిన సిద్ధ రాములు, మాజీ ఎంపీటీసీ రాజాగౌడ్, రాజేందర్, మండల టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది.



## కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలి

(మొదటి పేజీ తరువాయి)

సరిపడా త్రాగునీటి సౌకర్యాలకు గత స్కీమ్ ద్వారా ఉన్నప్పటికీ, పెరుగు తున్న జనాభా, అవసరాల దృష్ట్యా అమృత్ 2 పథకం క్రింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాబోయే తరాల వారికి నీటి ఎద్దడి సమస్యలు లేకుండా ఉండేందుకు పనులను చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే ఉన్న నీటి ట్యాంకు లకు తోడు మరిన్ని ఎక్కువ సామర్థ్యం గల ట్యాంకుల నిర్మాణాలు చేపట్టనున్నామని తెలిపారు. కోటగల్లి గుట్టమీద 18 లక్షలు లీటర్ల, ఇతర ప్రాంతాల్లో 8 లక్షలు, 6 లక్షల, 2 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులను నిర్మించనున్నట్లు తెలిపారు. రాబోయే 50 సంవత్సరాల వరకు అవసరమయ్యే నీటి సౌకర్యాలను సమకూరుస్తున్నమని తెలిపారు. బాన్సువాడ నియోజక వర్గంలో సాగు, త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఒకవేయి కోట్లతో ఇరిగేషన్ పనులు చేపట్టడం జరిగిందని వివరించారు. గరీబోల్లకి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని, త్వరలో ఆ ప్రక్రియ ప్రారంభం చేస్తామని తెలిపారు. ఇళ్ల స్థలాలు లేని పేదాలకు భూములు మంజూరు చేయాలని కోరారు. అంతకు ముందు 40 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రోహిబిష్ అండ్ ఎక్సైజ్ కార్యాలయ నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. రోడ్డు సేఫ్టీ కార్యక్రమాల్లో భాగంగా ర్యాలీ ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్ర మాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి కి విస్తృత ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. భక్తులు స్వామి వారిని దర్శించుకునే ముందు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కమిటీ సభ్యులు చూసుకొంటారు. ఆలయంలో ఉత్తర ద్వారాన్ని ఏర్పాటు చేయడంతో పాటు వేకువ జామునే అర్చామూర్తులకు అభిషేకం అర్చన పుష్పాలంకారం చేస్తారు. స్వామివారి ఉత్సవమూర్తులను ఉత్తర ద్వారంలో ఏర్పాటు చేసి వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరిస్తారు. అర్చన ఆరగింపులు చేసిన అనంతరం సరిగ్గా ఈ నెల 10 శుక్రవారం రోజు ఐదు గంటలకు ఉత్తర ద్వారం తెరిచి భక్తులకు దర్శన బాగ్యం కల్పిస్తారు. ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకుంటే సకల అబిష్టాలు, కోరుకున్న కోర్కెలు నెరవేరడమే కాకుండా పునర్జన్మ ఉండదని, ఏడాదికో మారు వచ్చే వైకుంఠ ద్వారా దర్శనం చేసుకోవాలని ఆలయ ప్రధాన అర్చకులు దప్పూరి ప్రవీణ్ చార్యులు స్పష్టం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి స్వామి వారి ఉత్తర ద్వారా దర్శనం చేసుకోవాలని ఆయన కోరారు.

## గత సంవత్సరం రబీ కాలానికి సి.ఏం.ఆర్. త్వరగా సరఫరా చేయాలి.

(మొదటి పేజీ తరువాయి)

కాలానికి సంబంధించిన సి.ఏం.ఆర్. (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యానికి అనుగుణంగా మిల్లర్లు సరఫరా చేయలేదని, ఈ నెల 25 లోగా నిర్ణయించిన కస్టమ్స్ మిల్లింగ్ రైస్ సరఫరా చేయని పక్షంలో సదరు రైస్ మిల్లుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆయా రైస్ మిల్లులను తనిఖీ చేసి స్టాక్ లను పరిశీలించాలని తెలిపారు. సి.ఏం.ఆర్. త్వరితగతిన సరఫరా చేయాలని అన్నారు. గత ఖరీఫ్ లో సి.ఏం.ఆర్. సరఫరాలపై కలెక్టర్ వాకబు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయించిన తేదీ లోగా సి.ఏం.ఆర్. సరఫరా చేయని మిల్లర్లకు నోటీసులు జరీచేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు మిల్లర్లు సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, మిల్లర్లు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి
# బిఆర్ఎస్ ప్రభుత్వానికి, సమయమే సరిపోలేదా...?

**- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమా ప్రభుత్వం..! - 2 లక్షల రుణమాఫీ చేసినా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది**

**- విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా**



**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు విలేకరులతో సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా, మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు అని ఆరోపించారు. బి ఆర్ ఎస్ పాలనలో రైతులకు ఎంతో అన్యాయం చేసారు ,అని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని తెలిపారు. గత బి ఆర్ ఎస్ పాలనలో లక్ష రూపాయల రుణమాఫీ అని విడతల వారిగా ఆరకోరా మాఫీ చేసి రైతులకు వడ్డీకే సరిపోలేదు అని రైతులకు బ్యాంకు చుట్టు తిప్పారు, అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే నే రైతుల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. సన్నారాకనికి500 బోనస్ ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమా పథకాలు ఉచిత బస్, 200 యూనిట్ వరకు కరెంట్ ఫ్రీ, ,రైతులకు రైతు బంధు 12,000రూపాయలు ఇస్తుంది అని రైతు కూలీలకు భూములు లేని రైతులకు కూడా 12,000రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అని అన్నారు . గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం సాగు చేయని భూములకు , రాళ్లు, రప్పలకి , బడా భూస్వాములకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు , రైతు బంధు ఇచ్చి ప్రజల సొమ్ము దుర్వినియోగం చేసారు అని అన్నారు. ఈరేస్ కేసు లో నిధుల పక్కదారి పట్టించారు అని ఈ కేసు విషయంలో ప్రజల దృష్టి మళ్లించడానికి బి ఆర్ ఎస్ నాటకాలు ఆడుతుంది అని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ మళ్లీ రైతులను ప్రజలను మోసం చేయడానికి కొత్త నాటకానికి తెరలేపుతుంది అని అన్నారు. జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు, నూతన ఇందిరమ్మ ఇల్లు,రైతు బంధు ఇస్తుంది అని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయటం సరికాదని ఏ గ్రామంలో ఐన గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లు కనిపిస్తున్నాయి అని మీ డబుల్ బెడ్ లు ఎన్ని ఇచ్చారో ఒక్కసారి ఆలోచించండి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఒక సంవత్సర కాలం మాత్రమే అయింది అని ఇంకా 4 సంవత్సరాలు కాలం ఉంది ఇంకా రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేస్తుంది అని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా విస్మరిచింది అని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉద్యోగ నియామకాలు చేపట్టింది అని తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారు అని అత్యధిక ఎల్ ఓ సి లు ,సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు ఇంటి వద్దకే పంపిణీ చేస్తున్నారు. బుగ్గ గండి రోడ్డు వంటి పెండింగ్ రోడ్డు పూర్తి చేసిన ఘనత ఎమ్మెల్యే మదన్ మోహన్ ది అని ప్రతిపక్ష నాయకులు విమర్శించటం తగదని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్,మాజీ జడ్పీటీసీ సామెల్,మాజీ జడ్పీటీసీ ఉష గౌడ్, ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ పప్పు వెంకటేశం, మాజీ సొసైటీ చైర్మన్ బొండ్ల సాయిలు, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, డైరెక్టర్ నాగం గోపి కృష్ణ, మాజీ ఎంపీటీసీ షేకావత్ అలీ,మండల మైనార్టీ అధ్యక్షుడు గఫర్,కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్, తిరుపతి, సంజీవ్ రెడ్డి,ముజీబ్ తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డయల్ 100 ను మిస్ యూస్ చేసిన వ్యక్తికి బైండోవర్

**సూర్య కామారెడ్డి,**

100 డయల్ ను మిస్ యూస్ చేసే వ్యక్తిని పట్టుకొని తాసిల్దార్ కార్యాలయం ఎదుట బైండోవర్ చేసిన సంఘటన కామారెడ్డి జిల్లా పెద్ద కోడప్పుగల్ మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా పెద్ద కోడంగల్ మండలంలోని వడ్లం తండా చెందిన భార్గవల్ బాబు అనే వ్యక్తి గత కొద్దిరోజులుగా 100 డయల్ మిస్ యూస్ చేస్తున్న కారణంగా మంగళవారం ఆ వ్యక్తిని పట్టుకొని మొదటి తప్పుగా భావించి లక్ష రూపాయల పూచికతపై పెద్ద కోడలు తాసిల్దార్ ముందు హాజరు పరిచినట్లు పెద్ద కోడపుగల్ ఎస్సై మహేందర్ తెలిపారు. ఎవరైనా 100 డయల్ను అత్యవసర సమయంలో యూస్ చేసుకోవాలని కోరారు. ఆకతాయిగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## అక్రమంగా మొరంను తవ్వుతున్న
# జెసిబి ట్రాక్టర్‌ను పట్టుకున్న తాసిల్దార్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలో అక్రమంగా గత కొద్ది రోజుల నుండి మొరం ను, అనుమతులు లేకుండా ఆక్రమంగా తరలిస్తూ, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. స్థానికులు పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో నేరుగా తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ సోమవారం జెసిబి మొరం తవ్వుతున్న సంఘటన స్థలానికి అకస్మాత్తుగా చేరుకొని మోరం తవ్వుతున్న, జెసిబి ని, తరలిస్తున్న ట్రాక్టర్ ను ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమంగా గుట్టలకు మొరం తవ్వుతున్న జెసిబి యజమాని గండి మాసంపేట గ్రామానికి చెందిన వ్యక్తి జెసిబి ని , ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. అనంతరం ఎల్లారెడ్డి మండల తాసిల్దార్ మహేందర్ కుమార్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమంగా ఎవరైనా మొరం తవ్వినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



## హైకోర్టు తీర్పు కేటీఆర్‌కు చెంపపెట్టు
# ఇప్పటికైనా కేటీఆర్ తీరు మార్చుకోవాలి

**- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

**సూర్య కామారెడ్డి**



ఎసిబి కేసులో కేటీఆర్ కు హైకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్ ను కొట్టివేయడం ఆయనకు చెంపపెట్టు అని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. ఎసిబి విచారణను కేటీఆర్ ఎదుర్కొక తప్పదు అన్నారు. 55,000 మంది యువకులకు ఉద్యోగాలు ఇచ్చామని మరో లక్షకు పైగా ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు ఈనెల 26 నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు కెసిఆర్ వరి వేస్తే ఉరే అన్నాడని కానీ తమ ప్రభుత్వం సన్న రకం వారికి పండించిన రైతులకు ఆదుకున్నామన్నారు. ఇప్పటికైనా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని విమర్శించడం తప్పులు తెలుసుకొని నడుచుకోవాలన్నారు.

## కమ్మర్ పల్లి మండల కేంద్రంలో
# జోరుగా సాగుతున్న అక్రమ మొరం దందాలు

**సూర్య కమ్మర్పల్లి**



కమ్మర్ పల్లి మండల కేంద్రంలో ఇసుక గుట్ట వద్ద మొరం మాఫియా దందా జోరుగా కొన సాగుతుంది ,రెవెన్యూ అధికారులకు విషయం తెలిసిన పట్టించుకున్న పాపాన పోలేదు అటు వైపు కనీసం కన్నెత్తి చూడటం లేదు. అక్రమంగా జేసీబిలతో పగలు రాత్రి లేకుండా మొరం తవ్వడం చేపట్టడంతో గుట్టలు మొత్తం కనుమరుగైపోవడం జరుగుతుంది. అధికారులకు అనుమతులు లేకుండా కమ్మర్ పల్లి మండలంలో ఉప్లూర్, కమ్మర్ పల్లి ఇతర గ్రామాల్లో కూడా ఎవరి భయం లేకుండా అక్రమ మొరం దందా జోరుగా నడుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మొరం దందాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర పార్టీ కార్యాలయంపై
# దాడిని ఖండించిన బిజెపి మండల శాఖ..

**సూర్య నవీపేట్**



మండల కేంద్రంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై యూత్ కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సిగ్గుచేటని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కార్యకర్తల రూపంలో గుండాలను పెట్టి ఇతర పార్టీ కార్యాలయాలపై దాడులు చేసిన కాంగ్రెస్ పార్టీ గుండాలను కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ నవీపేట్ శాఖ డిమాండ్ చేస్తుందని రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించిందని ఈ దాడికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి క్షమాపణ చెప్పవలసిందిగా మేం డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఇలాంటి దాడులు చేస్తే బిజెపి కార్యకర్తలు కూడా చూస్తూ ఊరుకోరని ప్రతి దాడులు చేయడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే సమక్షంలో చేరిన భాజపా నాయకుడు

**సూర్య రెంజల్**



మండలంలోని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కరణ్ రెడ్డి మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం రెంజల్ మండలంలోని కూనేపల్లి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కరణ్ రెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకొని తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరిగిందని, బోధన్ ఎమ్మెల్యే నియోజకవర్గం అభివృద్ధిని చూసి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్,డైరెక్టర్ కుర్మే శ్రీనివాస్, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు సాయ రెడ్డి,కిషన్ సేల్ మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ధనుంజయ్, నాయకులు మహిపాల్ రెడ్డి, రవి, విజయ్ తదితరులు ఉన్నారు.

## డిగ్రీ కళాశాలను సందర్శించిన పూర్వ విద్యార్థిని

**సూర్య కామారెడ్డి**



అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న కళాశాల పూర్వ విద్యార్థిని సైదా తాహుర మహవ్వష్ అమెరికాలోని న్యూ హవేన్ యూనివర్సిటీలో మెరైన్ బయాలజీలో మెరైన్ పాలసీ అండ్ మేనేజ్మెంట్ కోర్సులో ఉన్నత విద్యను అభ్యసిస్తూ మంగళవారం నాడు కళాశాలను సందర్శించారు. కళాశాలలో 2019- 2022 విద్యా సంవత్సరంలో ఫిషరీష్ లో డిగ్రీ పూర్తి చేసుకొని ఉన్నత చదువులు కోసం ఖండాంతరాలను దాటి అమెరికాలో ఉన్నతి విద్యను అభ్యసిస్తూ తన ప్రతిభ పాటవాళ్లతో ఎంతోమంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచినందుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ విద్యార్థిని సైదా తాహుర మహాష్ ను శాలువుతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె కిష్టయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. విశ్వప్రసాద్,డాక్టర్ జి. శ్రీనివాసరావు,అధ్యాపకులు డాక్టర్ రాజ్ గంభీరావు, తిరుమల మల్సూర్, మానస, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రాంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష

**సూర్య కమ్మర్పల్లి**



నిజమాబాద్ జిల్లా కమ్మర్పల్లి మండల కేంద్రంలో గత పదిహేను రోజుల కిందట స్థానిక ఎస్సై సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా, కమ్మర్ పల్లి గ్రామానికి చెందిన టేకు రమేష్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనాన్ని నడుపుతుండగా పోలీసులకు పట్టుబడడంతో అతని పైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు కాగా అతనికి ఆర్మూర్ కోర్టులో మంగళవారం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గంగాధర్ రెండు రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందని స్థానిక ఎస్సై అనిల్ రెడ్డి తెలపరు.